MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 360 | బుధవారం 10 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# అధికారుల ఆలోచనా విధానం మారాలి

- జనవరి 15 నాటికి అన్ని సేవలూ ఆన్ లైన్లో సేవలు అందించాలి
- మనం మెచ్చే పాలన కాదు.. ప్రజలు మెచ్చే పాలన అందివ్వాలి
- అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చండి
- టీటీడీ పనితీరు మెరుగవుతున్నా దేవదాయ శాఖ పని తీరు మారలేదు
- మంత్రులు, కార్యదర్శులు, హెచ్వోడీల సమావేశంలో సీఎం చంద్రబాబు




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ప్రజలు మెచ్చే పాలన అందించే దిశగా ప్రతి విభాగం, ప్రతి అధికారి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించుకోవాలని సూచించారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీల కాన్ఫరెన్సు జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులు హాజరయ్యారు. వడ్డీరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. అలాగే మూడు, నాలుగు - మిగతా3లో

## ఉర్దూ అకాడమీ ఏర్పాటై 50 ఏళ్లు

### 16 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు

### మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

దేశ చరిత్రలోనే ఉర్దూ భాషాభివృద్ధి కోసం పాటు పడిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మైనారిటీ శాఖా మంత్రి ఫరూఖ్ వెల్లడించారు. బుధవారం విజయవాడ షా జాహుర్ ముసఫిర్ ఖనలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షా సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రశాంగించారు. సమావేశానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ శుబ్లీ అధ్యక్షత వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భాషకు మతంతో సంబంధం లేదు అన్నారు. ఉర్దూ అకాడమీ చరిత్రలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివద్ధికి నూతన - మిగతా3లో

## డిసెంబర్ నుండి జనవరి నెల వరకు పర్వదినాల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు




**అంకుశం న్యూస్ తిరుమల డిసెంబర్ 10**

తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల వెంకన్న దర్శనాలను టీటీడీ 2025 డిసెంబర్ నెల నుండి 2026 జనవరి నెల వరకు శ్రీవారి ఆలయంలో నిర్వహించు పలు పర్వదినాల నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఆయా రోజుల్లో రద్దు చేయడం జరిగింది. డిసెంబర్ 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి ముందు రోజైన డిసెంబర్ 29వ తేదీ, డిసెంబర్ 30వ తేది నుండి జనవరి 8వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలు, జనవరి 25న రథ సప్తమి కారణంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడం జరిగింది. పైన పేర్కొన్న రోజులకు ముందురోజు వీఐపీ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలియజేయడమైనది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

## 16 నెలలు.. 30 వేల పర్యటాక పెట్టుబడులు

### సరికొత్త ఆవిష్కరణలకు పర్యాటక శాఖ నాంది




**(అంకుశం, అమరావతి, డిసెంబర్ 10):**

16 నెలల కాలంలో దాదాపు 30,000 పర్యాటక పెట్టుబడులతో ప్రగతికి చిరునామాగా ఏపీ పర్యాటక శాఖ నిలిచింది. ఇప్పటివరకు 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు జారీ.. వీటిలో ప్రారంభానికి సిద్ధంగా 3 ప్రాజెక్టులు ... పురోగతిలో 12 ప్రాజెక్టులు.. శంకుస్థాపనకు సిద్ధంగా 5 ప్రాజెక్టులు.. 7 ప్రాజెక్టులకు భూ కేటాయింపులు పూర్తి.. వీటన్నింటి ద్వారా పర్యాటకులకు అందుబాటులోకి 4597 రూమ్స్ వచ్చాయి. 2025%-%26లో దేశవ్యాప్తంగా 11,272 రూమ్స్ ఏర్పాటైతే మూడింట ఒక వంతు హోటళ్లు ఏపీలోనే ఏర్పాటు కావడం విశేషం. రాష్ట్ర విభజన తర్వాత కూటమి ప్రభుత్వ హయాంలో 8 పర్యాటక గమ్యస్థానాల్లో మౌలిక సదుపాయాల అభివద్ధికి కేంద్రం నుండి అత్యధికంగా రూ.428 కోట్ల నిధులు రాబట్టిన పర్యాటక శాఖ. టూరిజం పాలసీతో ఇన్వెస్టర్ల ఆకర్షణ..పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ తో దిశానిర్దేశం.. పారిశ్రామిక హోదాతో పర్యాటక రంగానికి ఊతం. అడ్వెంచర్ స్పోర్ట్స్ గైడ్ లైన్స్, హోమ్ స్టే మరియు బ్రెడ్, బ్రేక్ ఫాస్ట్, ఉపాధి, క్యారవాన్, ల్యాండ్ అలాట్ మెంట్ తదితర పాలసీ%-%2025 లతో వినూత్న ఆవిష్కరణలకు నాంది. త్వరలోనే కాంక్రీట్, చారిత్రక కట్టడాలు, మైస్, బీచ్ శాక్ , ఫిల్మ్ టూరిజం పాలసీతో పర్యాటక శాఖలో నూతనోత్తేజం. మిషన్ %-%2029కి అనుగుణంగా ఆర్థిక వద్ధి, ఉపాధి, సాంస్కతిక మార్పిడికి కీలకమైన పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ అభివద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, అధికారులు రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు, 10,000 హోమ్ స్టే లు, 20 శాతం జీవీఏ సాధన, 15 శాతం ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక శాఖ టీమ్.. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా 4500 నుండి 20 వేలకు పైగా క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటుకు చర్యలు. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటు, తలసరి ఆదాయానికి పర్యాటక శాఖ నుండి ఆర్థిక సహకారం అందించడం, ఉపాధి కల్పన, సమాజ భాగస్వామ్యంతో సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటకం దిశగా అడుగులు వేస్తోన్న పర్యాటక శాఖ. - మిగతా2లో



## పూర్తి డేటాతో రండి'.. ఇండిగో సీఈవోకు డీజీసీఏ ఆదేశం

ఇండిగో వ్యవహారంపై దర్యాప్తు కోసం డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు కమిటీ నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ ఇప్పటికే వెల్లడి ఇటీవలి అంతరాయాలకు సంబంధించిన సమగ్ర డేటా, అప్‌డేట్‌లు, పూర్తి నివేదికతో రావాలి"

# గ్రామాల అభివృద్ధికి ఉద్యోగులే కీలకం

-మొదటిపేజీ తరువాయి

తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు.

**వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యం..**

వెంకటకృష్ణ, శశిభూషణ్, కృష్ణతేజ వంటి వారు తనతో ఉన్నారు కాబట్టి మంచి ఫలితాలు సాధిస్తున్నామని వెల్లడించారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు.

ఉద్యోగుల ఇబ్బందులు పట్టించుకోలేదు...

గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతులు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు.

**ఉద్యోగుల బాగోగులు కోరుకుంటా...**

ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. ఉద్యోగి కొడుకుగా... ఉద్యోగుల బాగోగులు కోరుకునే వ్యక్తినని తెలిపారు. నేడు పూర్తి పార్శదర్శకంగా పదోన్నతులు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు.

**సీఎం సహకారం వల్లే...**

ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతులు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించామన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు.

**చూస్తూ ఊరుకోం...**

అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు.

**ఇవి ఆరంభం మాత్రమే...**

ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమీషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# దీపక్ రెడ్డి అత్యుత్సాహం తలంటిన అధిష్టానం

**అనంతపురం :** జేసీ ప్రభాకర్ రెడ్డి అల్లుడు, టీడీపీ ఎమ్మెల్సీ గుణపాటి దీపక్ రెడ్డికి నోటి దూల ఎక్కువ. అందులోనూ ఆయన పార్టీలో మరింత పట్టు సంపాదించాలనుకున్నారేమో. చినబాబును లోకేశ్ ను ప్రసన్నం చేసుకోవాలన్న తపనతో అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. అయితే చివరకు దీపక్ రెడ్డికి పార్టీ నాయకత్వం తలంటాల్సి వచ్చింది. దీపక్ రెడ్డి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు. 2021లో అనంతపురం స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా టీడీపీ తరుపున ఎన్నికయ్యారు. దీపక్ రెడ్డి ఇంకా తన రాజకీయ భవిష్యత్ మెండుగా ఉండాలని భావించినట్లుంది. అందుకే జాతీయ మీడియాలో నారా లోకేశ్ ను ఒక రేంజ్ లో పొగిడేందుకు ప్రయత్నించి నవ్వుల పాలవ్వడమే కాకుండా నాయకత్వం ఆగ్రహానికి కూడా గురయ్యారు.ఒక జాతీయ మీడియా ఛానెల్ లో ఆయన ఇండిగో సంక్షోభం గురించి మాట్లాడుతూ అనవసరంగా నారా లోకేశ్ ప్రస్తావన తెచ్చారు. అర్ణబ్ గోస్వామి అడగక ముందే లోకేశ్ అంతా ఇండిగో సంక్షోభాన్ని మానటరింగ్ చేస్తున్నారంటూ గొప్పలు చెప్పే ప్రయత్నం చేశారు. అది వికటించింది. అసలు నారా లోకేశ్ ఇండిగో సంక్షోభం గురించి పట్టించుకోలేదు. అది ఆయన పని కూడా కాదు. లోకేశ్ అమెరికా, కెనడా పర్యటనకు వెళ్లిపోయారు. కానీ దీపక్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి నారా లోకేశ్ వార్ రూమ్ నుంచి ఇండిగో సంక్షోభం నుంచి బయటపడేయటానికి ప్రయత్నించారని అనడంతో అర్ణబ్ గోస్వామి దుమ్ము దులిపేశాడు. లోకేశ్ కు, టీడీపీకి సివిల్ ఏవియేషన్ తో ఏం సంబంధమని ప్రశ్నించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.ఇక ఈ క్లిప్పింగ్ లను



పట్టుకుని వైసీపీ నేతలు ఒక ఆటాడుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా రంగంలోకి దిగారు. ఇండిగో సంక్షోభం కేంద్ర ప్రభుత్వం చూసుకుంటుందని చంద్రబాబు తెలిపారు. ఇండిగో ప్రమాణాలను పాటించలేదని, అందువల్లనే ప్రయాణికులకు అసౌకర్యం కలిగిందని చంద్రబాబు తెలిపారు. తమకు దానితో సంబంధం లేదని తేల్చి చెప్పి నష్ట నివారణ చర్యలు చంద్రబాబు స్వయంగా చేపట్టారు. ఇండిగో సంక్షోభం అంతర్గత విషయమని చంద్రబాబు తేల్చిచెప్పారు. జాతీయ మీడియాలో పార్టీతో పాటు లోకేశ్ పై కూడా విమర్శలు పెద్దయెత్తున రావడంతో దీపక్ రెడ్డికి గట్టిగానే అక్షింతలు పడ్డాయని తెలిసింది. తెలిసి, తెలయకుండా జాతీయ మీడియా ఎదుట మాట్లాడవద్దని, పార్టీ పరువును తీయవద్దంటూ పార్టీ అగ్రనేతలు క్లాస్ పీకినట్లు సమాచారం

# ఇంకా పదవెప్పుడు

**విజయవాడ :** మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రి పదవి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి ఏడాది అయింది. పోయిన సంవత్సరం సరిగ్గా ఇదే రోజున అంటే 09.12.2024 న ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో పార్టీ అధికారిక లెటర్ హెడ్ పై ఈ ప్రకటన చేశారు. అప్పటికి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి టీడీపీ, ఒకటి జనసేన, మరొకటి బీజేపీ తీసుకుంటాయని ప్రచారం జరిగింది. వాటిలో టీడీపీ నుండి బీద మస్తాన్ రావు, బీజేపీ నుండి ఖీ. కృష్ణయ్య, జనసేన నుండి కొణిదెల నాగబాబు అని అందరూ ఫిక్స్ అయ్యారు.అనూహ్యంగా టీడీపీ నుండి మరోపేరు సాన సతీష్ పేరు సీన్ లోకి రావడం తో టీడీపీ రెండు ఎంపీ స్థానాలు తీసుకొంది. సాన సతీష్ రాజ్యసభ సీటు వెనుకాల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆశీస్సులు ఉన్నాయన్న ప్రచారం గుప్పుమంది. జగన్ హయాంలో చంద్రబాబు జైలు కి వెళ్ళినప్పుడు ఢిల్లీ వ్యవహారాల్లో లోకేష్ కి అండగా సాన సతీష్ ఉన్నారని అందుకే ఆయనకీ ఆ పదవి దక్కింది అని టీడీపీ లో చాలామంది గుసగుసలాడారు. ఇక నాగబాబు కి రాజ్యసభ సీటు ఖాళీ లేకపోవడం తో ఆయనను మంత్రిమండలి లోనికి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లిఖిత పూర్వకం గా ప్రకటించారు. అయితే అది ఇప్పటికీ ఆచరణ లోనికి మాత్రం రాలేదు2019-24 మధ్యలో జనసేన లో నాగబాబు కీలక పాత్ర పోషించారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుండి ఎంపీ గా పోటీ చేసి అప్పటి వైసీపీ ఎంపీ అభ్యర్థి రఘు రామ కృష్ణం రాజు చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా 2024 వరకూ పార్టీ తరపున కీలకం గా ఉంటూ వచ్చారు. 2024, ఎన్నికల్లో నరసాపురం నుండి పోటీ చేద్దాం అనుకుంటే అది కూటమి కోసం త్యాగం చెయ్యాల్సి వచ్చింది. అనకాపల్లి నుండి పోటీ అనుకున్నా చివరి క్షణం లో అది బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ కోసం వదిలిపెట్టాల్సి వచ్చింది. మధ్యలో ఎమ్మెల్యే గా పోటీ చేద్దాం అనుకున్నా అదికూడా కుదరలేదు. దానితో రాజ్యసభ కు పంపుదామని పవన్ భావించారు. కానీ అదికూడా సాన సతీష్ కోసం వదలాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా నాగబాబుకి హ్యాండ్ ఇస్తూ ఉండడం పై అభిమానుల్లో ఏర్పడ్డ అసంతృప్తి ని చల్లార్చడానికి ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన లో భాగం గానే నాగబాబు కి మంత్రి పదవి అంటూ చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. కానీ ఏడాది దాటినా అది ప్రకటన లానే ఉండిపోయింది. అయితే ఆయన్ను ఎమ్మెల్సీ ని చేసి శాసన మండలి ... .ఏపీ క్యాబినెట్ లో ప్రస్తుతం ఒక్క ఖాళీనే ఉంది. దానిని నాగబాబు తో భర్తీ చెయ్యాలని చంద్రబాబు అనుకున్నా చివరి నిముషం లో జన సేనాని పవన్ కళ్యాణ్ పునరాలోచన లో పడ్డారని జనసేన వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే జనసేన నుండి పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ మంత్రులు గా ఉన్నారు. వీరిలో పవన్, దుర్గేష్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇప్పుడు నాగబాబు కి మంత్రి పదవి అంటే ఉన్న నాలుగు మంత్రి పదవుల్లో మూడు ఒకే సామాజిక వర్గానికి ఇచ్చినట్టు అవుతుంది. దానివల్ల జనసేన కు పూర్తిగా కులముద్ర పడిపోయే అవకాశం ఉంటుందని ప్రత్యర్థులకు ఆ అవకాశం ఇవ్వడం ఎందుకు అనేది పవన్ కళ్యాణ్ ఆలోచన గా చెబుతుంటారు ఎనలిస్ట్ లు.ఒకానొక సందర్భంలో పవన్ కూడా ఇండైరెక్ట్ గా ఇదే మాట చెప్పే ప్రయత్నం కూడా చేశారు. దానితో నాగబాబుకు మంత్రి పదవి అనేది రియాలిటీ కి దూరంగా ఉండిపోయింది. మరి త్వరలో జరుగబోతోందిఅని ప్రచారం లో ఉన్న మంత్రి మండలి పునర్వ్యవస్థీకరణ లో అన్నా నాగబాబు కి మంత్రి పదవి లభిస్తుందా లేదా అన్నది ఏపీ పాలిటిక్స్ లో ఆసక్తి కర చర్చ లా మారింది.

## అధికారుల ఆలోచనా విధానం మారాలి

-మొదటిపేజీ తరువాయి

త్రైమాసికాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా డ్రివెన్ గవర్నెన్సు అంశాలపై సూచనలు చేశారు. దీంతో పాటు సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభివద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్సు, ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారంపై హెచ్ఓడీలకు సీఎం సూచనలు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వాటి ఫలితాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ..'18 నెలల పాలను సమీక్షించుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి చర్చించకుని ఆ దిశగా అందరూ పని చేయాలి. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది... ప్రజలు మెచ్చే పాలన అందించాలి. ఫైళ్లు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారంతో డేటా లేక్ వ్యవస్థ సిద్ధం అయ్యింది. ఈ సమాచారంతో ఇకపై డేటా డ్రివెన్ గవర్నెన్స్ దిశగా అందరూ పని చేయాలి. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపీ అడుగులు వేస్తోంది. అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయి. విశాఖలో 1 గిగా వాట్ సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ప్రధానిని మైక్రో సాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కలిశారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమని చెప్పారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చు. విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం. ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచన చేసి అభివద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా... అభివద్ధి పనులు ఆగకుండా చూడాలి. ఈ విధంగా చేయాలంటే అధికారులు వినూత్నంగా ఆలోచన చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాన్ని జోన్లుగా, రీజియన్లుగా, కారిడార్లుగా, క్లస్టర్లుగా హబ్ లుగా విభజించుకుని అభివద్ధి చేయాలని నిర్ణయించాం. అన్ని శాఖలు, అన్ని ప్రభుత్వ సేవల్లో ప్రజల్లో సంతప్త స్థాయిని నమోదు చేస్తున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో చక్కగా వ్యవహరించాలి. టీటీడీ పనితీరు మెరుగు అవుతోంది. కానీ దేవదాయ శాఖ పని తీరు మెరుగు పడడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలి. జనవరి 15 నాటికి అన్ని సేవలూ ఆన్ లైన్లో సేవలందించే పరిస్థితి రావాలి."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉర్దూ అకాడమీ ఏర్పాటై 50 ఏళ్లు

-మొదటిపేజీ తరువాయి

అధ్యాయం లిఖిస్తాము. ఉర్దూ అకాడమీ ఉద్యోగుల్లో పని చేసిన వారికి గుర్తింపు, చెయ్యని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చైర్మన్ ఫరూక్ శుబ్లీ మాట్లాడుతూ ఉద్యోగులంతా నా కుటుంబ సభ్యులు మరియు మీ కష్టాలను మా కష్టాలు అని అనుకునే విధంగా శక్తివంచన లేకుండా పని చెయ్యండి అని అన్నారు. సీఎం చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తామని అలాగే అధిక ప్రాధాన్యత రాయలసీమ ప్రాంతానికి ఇస్తామని అన్నారు. 159 మంది ఉద్యోగుల్లో 14 మంది గైర్హాజరైన వారికి తక్షణమే మెమో జారీ చెయ్యాలని అకాడమీ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు. వారోత్సవాలను సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరుతో ఈనెల 16 నుండి 20 వరకు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సిహెచ్ శ్రీధర్, ఉర్దూ అకాడమీ సెక్రటరీ గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య, ఉద్యాన పంటలపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. శాస్త్రీయ విధానంలో పంటల ప్రణాళిక, ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్‌ను ప్రారంభించి, అందులో అందుబాటులో ఉన్న పరికరాల వివరాలను పొందుపరచాలని సూచించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు ఉండాలని, వరికి ప్రత్యామ్నాయంగా రాగులు, జొన్నలు, సజ్జల వంటి చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

**ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు సీఎంకు వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. రైతులకు 7.39 కోట్ల గోనె సంచులు అందుబాటులో ఉంచామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రూ.4,085 కోట్లు చెల్లించామని వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 32 శాతం అధికమని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎన్డీఏ ప్రజాప్రతినిధులంతా కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా ఇవ్వాలని సూచించారు. రబీ సీజన్‌లో ప్రజలు తినే వరి రకాల సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయ మార్కెటింగ్‌పై దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు.

**సీసీఐ తీరుపై సీఎం అసహనం**

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్లాట్ల కేటాయింపులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసే విషయంలో అనవసర ఇబ్బందులు సృష్టించవద్దని హెచ్చరించారు. ఈ సమస్యలపై వెంటనే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

**వాణిజ్య, ఉద్యాన పంటలపై దృష్టి**

మిర్చి వంటి పంటలకు మెరుగైన మార్కెట్ కల్పించేందుకు విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని సీఎం అన్నారు. ధరలు ఒక్కసారిగా పడిపోకుండా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో 'రేషనలైజేషన్' విధానాన్ని పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. దీనివల్ల దశలవారీగా పంట మార్కెట్‌కు వచ్చి గిట్టుబాటు ధర లభిస్తుందని వివరించారు. అరటి, నిమ్మ వంటి ఉద్యాన పంటల కొనుగోలుదారులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సాగవుతున్న సుబాబుల్ రైతులకు మార్కెట్‌కు అనుగుణంగా ధర దక్కేలా చూడాలన్నారు. రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లి పంటకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్, నో పెట్రోల్

· ·తిరుపతిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు డిసెంబర్ 15 నుండి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి జిల్లా పోలీసులు 'నో హెల్మెట్?నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేయనున్నారు.జాతీయ రోడ్డు ప్రమాదాల డేటా ప్రకారం దాదాపు 45 శాతం ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనదారుల వల్లే సంభవిస్తున్నాయని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ఈ మరణాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు.వాహనదారుడు, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్లు సరిగ్గా ధరిస్తే ఇలాంటి మరణాలలో 40 శాతం నివారించవచ్చని ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు కుటుంబంపై మానసికంగానే కాకుండా ఆర్థిక భారాన్ని కూడా కలిగిస్తాయన్నారు. దీనికి సంబంధించి, తిరుపతి జిల్లా పోలీసులు జిల్లా అంతటా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. ఇవి డిసెంబర్ 15 వరకు కొనసాగుతాయి.ప్రజలు ఈ నియమాన్ని అర్థం చేసుకోవడానికి, పాటించడానికి మేం తగినంత సమయం ఇస్తున్నాం. రైడర్, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి. డిసెంబర్ 15 తర్వాత, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.' అని ఎస్పీ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ పంపుల యజమానులకు ఈ అమలు ప్రణాళిక గురించి ఇప్పటికే సమాచారం అందించారు తిరుపతి పోలీసులు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని, ఈ మేరకు పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఏపీలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. నవంబర్ 5వ తేదీ దాకా సగటున రోజుకు 50 ప్రమాదాలు జరగ్గా..

# ఘనంగా “అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం”.!

**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 10:** పట్టణంలోని కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, రాజనీతి శాస్త్రం విభాగ అధిపతి డా. బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు నడుమ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి, మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన 1948 డిసెంబర్ 10వ తేదీ నాడు ప్రపంచ మానవళికిహక్కులను ప్రసాదించారని తెలియచేశారు. ప్రపంచంలోని అన్ని దేశాలు మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నాయని, ఈ సంవత్సరం (2025)ల “సామాజిక న్యాయం మరియు మానవ హక్కుల సంస్కృతిని లోతుగా తెలియ చేయడం ,సమానత్వం, మరియు అందరి హక్కులను రక్షించడంపై దృష్టి, ప్రత్యేకించి AI, వాతావరణ మార్పులు వంటి ప్రస్తుత




ప్రపంచ సమస్యల నేపథ్యంలో వంటి అంశాలు ముఖ్య చర్చనీయాంశాలుగా ఉన్నాయని, మన రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులను అనుభవిస్తు విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ముఖ్యంగా మహిళలు, కార్మికులు, వెనుకబడిన వర్గాలతో పాటు ఇతర వర్గాలు తమ హక్కుల ఉల్లంఘనను గుర్తించి, హక్కులను కాపాడుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. డా. ఎస్.షమీవుల్లా మాట్లాడుతు సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించి, తమ హక్కులను కాపాడుతూ తోటి వారి హక్కులకు భంగం కలిగించకుండా మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎ. కిరణ్ కుమార్, డా.బి.త్రివేణి, డాక్టర్ ఎస్. షమీవుల్లా, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, టి.సరస్వతి, బి.ఆనంద్, జి.మీనా,... తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# పాఠాలు చెప్పిన అనంత కలెక్టర్ ఓ ఆనంద్

**– ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 10 :** గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల (బాలికల)ను బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, విద్యార్థులతో భోజనం బాగుందా, రోజు ఏం మెనూ పెడుతున్నారు, భోజనం నాణ్యతగా ఉందా అంటూ ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. పదవ తరగతిలో మ్యాథమెటిక్స్ లో త్రికోణమితి అనే చాప్టర్ లో ఒక ప్రాబ్లం ఇచ్చి దీనిని సాల్వ్ చేయాలని విద్యార్థులకు సూచించగా, కొంతమంది విద్యార్థులు ప్రాబ్లం పరిష్కరించారు. విద్యార్థులంతా కూడా మ్యాథ్స్ ప్రాబ్లంలను సాల్వ్ చేసేలా మంచి బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాక్షించారు.

– ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వజ్రకరూరు మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం



నుంచి 149 విలేజ్ హెల్త్ క్లినిక్లను మంజూరు చేయడం జరిగిందని, వాటిని రెండు మూడు నెలలలోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పెట్టుకోవడం జరిగిందని, రాబోయే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్రస్థాయిలో ప్రణాళిక తయారు చేయడం జరిగిందని, క్షేత్రస్థాయిలో ప్రణాళిక ఏ విధంగా అమలు అవుతుందో చూసేందుకు గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల (బాలికల)ను తనిఖీ చేశామన్నారు. ఒకటి, రెండు లొకేషన్



లలో సిబ్బంది ఇబ్బందులు ఉన్నాయని, త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. అకడమిక్ ఇన్స్ట్రక్టర్ విద్యావలంటీర్ కు సంబంధించి జిల్లాలో 80 దాకా ఖాళీలు ఉన్నాయని, వారిని నియమించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చియున్నారని, ఎక్కడైతే ఉపాధ్యాయుల సమస్య ఉన్న చోట కొంతవరకు పూర్తిగా నియమించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

– ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ రమాదేవి, ఎంఈఓ2 సుబ్బరాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంత లో డ్రగ్స్-గంజాయి నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

– జిల్లా ఎస్పీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కాలేజీల ఈగల్ క్లబ్బుల నోడల్ ఆఫీసర్లకు అవగాహన



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం డిసెంబర్ 10**

అనంతపురం జిల్లా NCORD సమావేశంలో గౌరవ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, మరియు జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఇచ్చిన సూచనలు, ఆదేశాల మేరకు జిల్లాలోని ఈగల్ క్లబ్ల నోడల్ ఆఫీసర్లకు ఈరోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కాలేజీల ఈగల్ క్లబ్బుల నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజీల రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ శ్రీ వెంకటరమణ నాయక్, అనంతపురం డిటిసి డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, ఈగల్ నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ జయపాల్ రెడ్డి, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్లు జయనరసింహ, జాకీర్ హుస్సేన్, ఈగల్ సెల్ అనంతపురం ఆర్ఎస్ఐ హనుమంతు పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే ఆరోగ్య, మానసిక, సామాజిక మరియు చట్టపరమైన దుష్ప్రభావాల గురించి వక్తలు పూసగుచ్చినట్లు వివరించారు. అదేవిధంగా... విద్యార్థుల్లో కనిపించే అసహజ ప్రవర్తన మార్పులను గుర్తించే విధానం, వాటిని కాలేజ్ యాజమాన్యం, తల్లిదండ్రులు మరియు సంబంధిత శాఖలకు ఎలా తెలియజేయాలనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 ద్వారా గోప్యంగా సమాచారాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈగల్ సోషల్ మీడియా ప్లాట్ఫాంల ద్వారా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలను విద్యార్థులకు విస్తృతంగా చేరవేయాలని సూచించారు.

విభాగాలన్నీ సమన్వయంతో పనిచేస్తేనే డ్రగ్స్- గంజాయి రహిత విద్యార్థి సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా.. పార్టీ అండగా ఉంటుంది.. పరిటాల శ్రీరామ్

– టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల ప్రమాద బీమా

– గంగులప్ప కుటుంబానికి బీమా పత్రం అందజేసిన శ్రీరామ్

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 10:** కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండలం ఎనుములవారిపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త గంగులప్ప రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గంగులప్ప మృతితో ఆయన కుటుంబం ఇబ్బందులో ఉంది. అయితే గంగలప్పకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో పరిటాల శ్రీరామ్ చొరవ తీసుకుని వివరాల్ని పార్టీ కార్యాలయానికి పంపారు. దీంతో గంగులప్ప కుటుంబానికి రూ.5లక్షల ప్రమాద బీమా మంజూరైంది. పార్టీ అధిష్టానం పంపిన బీమా పత్రాన్ని పరిటాల శ్రీరామ్ అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఇది పార్టీ నుంచి అందుతున్న సాయం మాత్రమేనని.. భవిష్యత్ లో మీకు ఏ కష్టం వచ్చినా మేము




అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్ద మరణంతో చాలా ఇబ్బందుల్లో పడ్డామని..ఇలాంటి కష్టకాలంలో 5లక్షల సాయం అందించినందుకు వారు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కార్యకర్త అంటే చాలా మంది జెండా మోసే వారిగా మాత్రమే చూస్తారని.. కానీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాత్రం తన కుటుంబ సభ్యుడిగా భావించారన్నారు. కార్యకర్తకు కష్టం వస్తే తనకు వచ్చినట్టుగా భావించి.. ఈ బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. అనుకోని సంఘటన ఏదైనా జరిగితే.. ఇది ఆ కుటుంబానికి ఎంత గానో ఉపయోగపడుతోందన్నారు. ఇలాంటి పార్టీలో ఉన్నందుకు ప్రతి ఒక్కరూ గర్వపడుతున్నారని శ్రీరామ్ అన్నారు....

## ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగుమతి కోసం తాడిపత్రి నుంచి ఢిల్లీ, ముంబైలకు రైలు నడపండి.

– నిత్యం రైలు నడిపేలా చర్యలు తీసుకోవాలి

– : గుంతకల్లు రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తని కోరిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 10 :** గుంతకల్లు రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో బుధవారం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగుమతి కోసం జిల్లాలోని తాడిపత్రి నుంచి ఢిల్లీ మార్కెట్ కు, ముంబై పోర్ట్ లకు ఏడాది పొడవునా నిత్యం రైలు నడిపేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో చీని, అరటి, మామిడి, దానిమ్మ, పుచ్చకాయ ఉద్యాన పంటలకు సంబంధించి 72,018 హెక్టార్లలో 19,22,282 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి అవుతోందని, అందులో ఉత్తర రాష్ట్రాలకు మార్కెట్ చేయబడిన ఉత్పత్తి 10,70,828 మెట్రిక్ టన్నులు ఉంటుందని, ఎగుమతి చేయబడిన ఉత్పత్తి 1,87,104 మెట్రిక్ టన్నులు ఉంటుందని, మొత్తం రూ.3,470 కోట్ల ఉత్పత్తి విలువ



ఉంటుందన్నారు. జిల్లా ఉద్యానవన పంటలకు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఇక్కడ 1,10,324 హెక్టార్ల విస్తీర్ణంలో పండ్ల జాతులు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు మరియు పువ్వులు, ఇతర ఉద్యానవన పంటలు పెరుగుతాయని తెలిపారు. తాడిపత్రి నుంచి ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగుమతి కోసం రైలు నడిపేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ఈ విషయం గురించి పూర్తిగా చర్చించి ప్రణాళికలు రూపొందించడానికి ఎగుమతిదారులు, కొనుగోలుదారులతో, యంత్రాంగంతో సమావేశం పెట్టుకుంటామని అన్నారు.

## ప్రతి ఒక్కరూ వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలి!



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 10:** దేశ పౌరులంతా జాతి, కులం, మతం, లింగ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కులను కలిగి ఉంటారని జాతీయ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ జూకూరు సుమలత పేర్కొన్నారు. స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు బుధవారం ఏర్పాటు చేసిన మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్ష వర్ధన్ మాట్లాడుతూ మన హక్కులను ప్రతి ఒక్క పౌరుడూ తెలుసుకుని మెలగాలని తెలిపారు. లీగల్ సెల్ టౌన్ ప్రెసిడెంట్ భార్గవి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మానవ హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా తాము కృషి చేస్తున్నామని తెలిపారు.మండల లీగల్ సెల్ ప్రెసిడెంట్ బాల సుందరి మాట్లాడుతూ విద్యావంతులైన యువతి యువకులు వీటిపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా మహిళలు తమ హక్కులను ఎరిగి మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్,పట్టణ మహిళ హక్కుల ప్రెసిడెంట్ ఫర్హాన్ బేగం, జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం వాల్ పోస్టర్లు విడుదల చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్.

**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 10:** హిందూ సమ్మేళనం ధర్మవరంలో డిసెంబర్ 21సాయంత్రం 4.00 నుండి కాలేజీ గ్రౌండ్లో నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా వీటికి సంబంధించి వాల్పోస్టర్ విడుదల, స్థానిక ఎమ్మెల్యే వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ , ధర్మవరంలో మంత్రికార్యాలయంలో హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించడం



జరిగింది అని పులి చర్ల వేణుగోపాల్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హిందువులు అందరూ, కులాలకు, వర్ణాలకు, వర్గాలకు, అతీతంగా, పిల్లలు పెద్దలు మాతృమూర్తులు కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం అనేది హిందూ ఐక్యతకు నిదర్శనమని వారు తెలిపారు. కావున వందలాదిమంది హిందువులు ఈ హిందూ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కార్యదర్శి, సి కె వివేకానంద, సింగనమల కిషోర్ , బిజెపి సీనియర్ నాయకులు అంబటి సతీష్,కుమార్ నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడవాలి

– శేక్షానపల్లి గ్రామంలో మహాత్మ గాంధీ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి



**అంకుశం న్యూస్ ఉరవకొండ డిసెంబర్ 10:** మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నేటి యువత మనందరం నడవాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఉరవకొండ మండలంలోని శేక్షానపల్లి గ్రామంలో ఈరోజు మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి హాజరయ్యారు. ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి గారు మహాత్మా గాంధీ గారి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాదు, అహింస, సత్యం, సమానత్వం అనే శాశ్వతమైన విలువలను అందించిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. గాంధీ గారి ఆలోచనలు, మార్గదర్శక సూత్రాలు ఈ కాలంలో కూడా ప్రతి మనిషికి ప్రేరణగా నిలుస్తున్నాయని, గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపిన దృక్పథం మనందరికీ దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఉద్యాన అనుబంధ రంగాల వృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

– కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి డిసెంబరు 10:** బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ హాలులో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన (PMDDKY) పరిధిలో జిల్లాలో అమలు చేయాల్సిన దీర్ఘకాలిక లక్ష్యాలు, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలు, కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన పై జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన వ్యవసాయ,



ఉద్యానవన, పశుసంవర్ధకం, డిఆర్డిఏ, డిడబ్ల్యూఎంఏ మరియు ఇతర అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో అమలవుతున్న పథకాలు, లక్ష్యాలు, సాధించిన ప్రగతి ఇంకనూ చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళిక అంశాలపై అధికారులతో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి నియోజకవర్గంలో భౌగోళిక, పంటపద్ధతులు, నీటి వనరులు, నేల స్వభావం వంటి క్షేత్రస్థాయి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన అవుట్కమ్ వ్యూహంతో జిల్లా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి. లక్ష్యాలు స్పష్టంగా, సాధ్యసాధ్యతలపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన శాఖ పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షిస్తూ సూక్ష్మసేద్యం పథకం (Micro-Irrigation) పురోగతిని వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్ పనులు వెంటనే ముగించాలని సూచించారు. అలాగే పశుసంవర్ధక శాఖ కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేసి రైతులకు అవగాహన పెంపుదలపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. డిఆర్డిఏ, డ్వామా లలో జరుగుతున్న కార్యక్రమాల పురోగతిని పరిశీలించి, అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్, డిఆర్డిఏ పీడీ నరసయ్య, డిడబ్ల్యూఎంఏ పీడీ విజయ ప్రసాద్, ఏపీఎంఐపి పీడీ సుదర్శన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభాదాస్ తో పాటు వివిధ శాఖల మండల మరియు డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# – అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 84,339 సంతకాలు

- భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు
- ఈనెల 15న అనంతపురంలో భారీ ర్యాలీ
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి





**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 10 :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అపూర్వ స్పందన వచ్చిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజలు చేసిన సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరితాళ్లు అని అభివర్ణించారు. అక్టోబర్ 10వ తేదీన అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసింది. బుధవారం అనంత వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి సంతకాల ప్రతులను వైసీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. ముందుగా క్యాంప్ కార్యాలయం వద్ద సంతకాల ప్రతులను ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాక్సుల్లో ఉంచారు. ఆ తర్వాత ప్రత్యేక వాహనంలో వాటిని ఉంచి బైక్ ర్యాలీగా వెళ్లి వైసీపీ జిల్లా కార్యాలయం వద్దకు చేర్చారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 18 నెలల్లోనే అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. రైతు సమస్యలు, విద్యార్థి సమస్యలపై ఆందోళనలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పేదలకు చేరువ చేశారని చెప్పారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలతో పాటు వాటికి అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి వైసీపీ పాలనలోనే 5 కళాశాల్లో తరగతులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలను 30 శాతం నుంచి 70 శాతం పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాలేజీల ప్రైవేటీకరణకు పూనుకుందని తెలిపారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే మెడికల్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల కోటా రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పైగా ప్రైవేట్ వాళ్లకు కళాశాలలను అప్పగించి అందులోని సిబ్బందికి ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేశారని, దీనికి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 60 వేల సంతకాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రజల నుంచే కాకుండా గత ఎన్నికల్లో కూటమికి ఓటు వేసిన వాళ్లు కూడా సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారని తెలిపారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో 84,339 సంతకాలు సేకరించామని, వాటన్నింటినీ డిజిటలైజ్ చేసినట్లు చెప్పారు. వైసీపీ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ప్రజా స్పందనను చూసి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా వచ్చిన సంతకాల ప్రతులను జిల్లా కేంద్రంలోని వైసీపీ కార్యాలయం వద్దకు చేర్చి ఈనెల 15వ తేదీన అనంతపురంలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైసీపీ రాష్ట్ర కార్యాలయానికి ప్రత్యేక వాహనాల్లో వాటిని తరలిస్తామన్నారు. ఈనెల 17వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌ను కలిసి సంతకాల ప్రతులను అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం దిగివచ్చేలా ఈనెల 15వ తేదీన అనంతపురంలో ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ అనంతపురం జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణకు అడుగడుగునా ఆంక్షలు విధించారన్నారు. వైసీపీ కార్యకర్తలను బెదిరించినా వెనకడుగు వేయలేదని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున సంతకాలు చేశారన్నారు. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో టార్గెట్‌కు మించి సంతకాలు చేశారని, ప్రజల మద్దతుతోనే ఇదంతా సాధ్యమైందని తెలిపారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల రూపురేఖలు మారుస్తున్నాం








- తగరకుంట రోడ్డు పనుల పరిశీలన సందర్భంగా పరిటాల సునీత
- తగరకుంటలో 24గంటల విద్యుత్ సరఫరా ట్రాన్స్ ఫార్మర్ల ప్రారంభం
- ఏడాదిన్నరలో ఎన్నో పనులు చేశాం.. ఇంకా చేయాల్సి ఉందన్న సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 10:** రాప్తాడు నియోజకవర్గం లో గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని రోడ్లు నిర్మాణాలు చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని రోడ్లు రూపురేఖలు మారుస్తున్నామని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం లో గతంలో పాలకులు అవినీతి లక్ష్యంగా పనిచేశారని పైసల కోసం వేధించారని ఒక్క రోడ్డు కూడా వేయలేదని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత ఆరోపించారుగత ఐదేళ్లలో గుంతలు పడ్డ రోడ్లకు కనీసం ప్యాచ్ లు వేయలేని వారు కూడా ఈరోజు మాట్లాడుతున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రోడ్ల నిర్మాణ పనులు ఇప్పుడు శరవేగంగా జరుగుతున్నాయి. అలాంటి రోడ్డు పనుల్లో ఒకటైన రంగంపేట నుంచి వయా చెన్నమనాయుని కోట, తూముచర్ల మీదుగా తగరకుంట వరకు జరుగుచున్న 13.5కిలోమీటర్ల రోడ్డు పనులను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎప్పటిలోగా పూర్తవుతాయన్న అంశాల గురించి ఆరా తీశారు. తూముచర్లలో అత్యాధునికి వర్మీ కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించి.. అక్కడ జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. గ్రామ పంచాయతీ ఆదాయం పెంచేందుకు వర్మీ కంపోస్ట్ యూనిట్ లో మరింత మెరుగ్గా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడున్న ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని సద్వినియోగం చేసుకుని వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే తగరకుంట నుంచి కట్టకింద తాండాకు వెళ్లే మార్గంలో 86లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామస్థులకు మూడుసెంట్ల ఇంటి స్థలం కేటాయింపుకు సంబంధించి అధికారులతో చర్చించారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి స్థల సేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం తగరకుంట గ్రామంలో 24గంటల విద్యుత్ సరఫరా ఉండేలా ఆర్.డి.ఎస్.ఎస్ స్కీమ్ 3ఫేస్ వ్యవస్థను ప్రారంభించారు. 63కెవీ ట్రాన్స్ ఫార్మర్లు 6, 100కెవి ట్రాన్స్ ఫార్మర్లు 6, 25కేవీ 3ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించారు. గ్రామంలో ఇక మీదట విద్యుత్ సమస్యలు ఉండవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్టు చెప్పారు. గ్రామ పంచాయతీల ఆదాయం పెంచే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో గుంతలు పడ్డ ఈ రోడ్ల పై కనీసం ప్యాచ్ లు వేసి ఉన్నా.. ఇన్ని రోజులు ఇబ్బంది పడేవారు కాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకనే ఈ 13.4కిలోమీటర్లు మేర బిటి రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. 6కోట్ల 40లక్షల ఏఐబీ నిధులతో బిటి రోడ్డు, కల్వర్టుల నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం 6కిలోమీటర్లు బి.టి రోడ్డు పూర్తి చేశామన్నారు. తక్కిన 7కిలోమీటర్లు బి.టి రోడ్డు, సి.సి రోడ్డు పనులు, 7పైప్ కల్వర్టులు, 2చెక్ డ్యామ్స్ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణలు జరిగాయన్నారు. అయితే ఇప్పటి వరకు చేసింది కొంతేనని.. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయన్నారు. ప్రధాన్యత వారిగా అన్నీ చేస్తూ వస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# ప్రజా వైద్యం... ప్రజల హక్కు... మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి

- అనపర్తిలో కోటి సంతకాల ఉద్యమానికి అద్భుత స్పందన
- వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించకపోతే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరిక
- రెండు నెలలపాటు గ్రామాలు చుట్టి, ఇంటింటికి వెళ్లి వైయస్ఆర్‌సీపీ శ్రేణుల భారీ అవగాహన కార్యక్రమం
- అనపర్తి నియోజకవర్గంలో మొత్తం 60,129 సంతకాల సేకరణ
- సంతకాల పత్రాలను జిల్లా కార్యాలయానికి తరలించేందుకు ప్రత్యేక వాహనం ఏర్పాటు
- మీడియా, ప్రజల సమక్షంలో కోటి సంతకాల పత్రాల ప్రదర్శన
- ఈ నెల 17న గవర్నర్ తో జగన్ భేటీ





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 10:** అనపర్తి నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన “కోటి సంతకాల మహాయజ్ఞం” కు ప్రజల నుండి ఉధృతమైన స్పందన లభించింది.

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అనపర్తి నియోజకవర్గంలో ఒక ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందింది. క్రమబద్ధంగా రెండు నెలలపాటు నాలుగు మండలాల్లో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రతి ఇంటిని చేరుకుంటూ పార్టీ శ్రేణులు ప్రజలకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడంతో, ఉద్యమానికి అపూర్వ స్పందన లభించింది. ఈ క్రమంలో అనపర్తి నియోజకవర్గంలో మొత్తం 60,129 సంతకాలు సేకరించామని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సేకరించిన కోటి సంతకాల పత్రాలను జిల్లా వైయస్ఆర్‌సీపీ కార్యాలయానికి పంపించేందుకు అనపర్తి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మీడియా, ప్రజల సమక్షంలో పత్రాలను ప్రదర్శించి, వాటిని ప్రత్యేక వాహనంలో తరలింపు కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి – “ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. సేకరించిన పత్రాలను ఈ నెల 15వ తేదీన జిల్లా కార్యాలయం నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపనున్నారు. తదుపరి రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను ఈ నెల 17వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్ కి అందజేస్తారు.

ప్రజల అభిప్రాయానికి గవర్నర్ కి వివరించనున్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పెద్ద ఎత్తున వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ప్రధమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 10:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత ని రామచంద్రపురం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్, ముషిణి సర్వారాయుడు, పోలిశెట్టి శ్రీనివాసరావు, దొమ్మలపాటి సత్యనారాయణ మరియు బార్ సభ్యులు వాకలపూడి జయ శంకర్, సూరంపూడి సత్యనారాయణ, బోడపాటి సురేష్ కుమార్, సన్నపు కుమార్ స్వామి, చిన్నం వీర్రెడ్డి, పిల్లా పృథ్వి రామయ్య, చోడి జాన్ రత్నం మరియు బార్ అధ్యక్షులు వి.గోపాలరావు కలిసి, రామచంద్రపురం జిల్లా కోర్టు ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు

**జిల్లాకి ఒక వేద పాఠశాల ఏర్పాటు చేయాలి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు.**





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 10:** అనపర్తి మండలం పెదపర్తిలో శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి శివచార్య ఆచార్యులు ఆధ్వర్యంలో 41 రోజులు పూజ కార్యక్రమాలు ముగింపు సందర్భంగా శ్రీ రుద్రయాగ – చండీయాగ – నవగ్రహయాగ మహాకోటి బిల్వార్చన కోటి కుంకుమార్చన – పూర్ణహుతి హెూమం మరియు స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములలో పాల్గొన్ని, స్వామి వార్లను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు పద్మావతి దంపతులు మరియు కుటుంబ సభ్యులు,ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి,వేగుళ్ళ జోగేశ్వరరావు,ఎమ్మెల్సీ సోము వీర్రాజు,గోదావరి ఈస్టన్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్,తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి శివచార్య ఆచార్యులు కి కనకాభిషేకం చేసి,సత్కరించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు పద్మావతి దంపతులు మరియు కుటుంబ సభ్యులు,ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, గోదావరి ఈస్టన్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్, బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి శివచార్య ఆచార్యులు శిష్య బృందం. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ,మండల కూటమి నాయకులు,పెదపర్తి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు,భక్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో పోరాడుతున్న బాలునికి అండగా నారా లోకేష్


ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో రూ.12లక్షలు ఎల్.ఓ.సీ ద్వారా సాయం



**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 10:** 12ఏళ్ల వయసులోనే ప్రాణంతకమైన బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న బాలునికి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు అండగా నిలిచారు. అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ కు చెందిన 12 ఏళ్ల చిన్నికృష్ణ ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. బెంగుళూరులోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్, కీమోథెరపీ కోసం లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. తమకు సాయం అందించాలంటూ గత నెలలో మంత్రి నారా లోకేష్ గారిని అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో కుటుంబసభ్యులు కలిశారు. బాలుని గురించి తెలుసుకోవాలని మంత్రి లోకేష్ గారు ఎమ్మెల్యే దగ్గుపాటి గారికి సూచించారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకుని బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. బాలునికి ఎలాగైనా సాయం అందించాలన్న ఉద్దేశ్యంతో రూ.12లక్షలు సాయం అందించేందుకు ప్రయత్నాలు చేశారు. విషయాన్ని మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కూడా మానవత్వంతో స్పందించారు. సీఎంఆర్ఎఫ్ పరిధిలో చికిత్సలకు ముందే ఎల్.ఓ.సి ద్వారా రూ.12 లక్షలు సాయం అందజేశారు. దీనిపై చిన్నారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారితో పాటు మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డ కోసం ఇంత సాయం చేస్తున్న మిమ్మల్ని ఎప్పటికీ మరువలేమన్నారు. బాలుడు క్యాన్సర్ నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ఆకాంక్షించారు..

## దేవాలయాల్లో సోలార్ కార్‌పోర్ట్‌లకు ప్రస్తుతం ప్రత్యేక పథకం లేదు

- కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్సో నాయక్ వెల్లడి.
- దేవాలయాల్లో సౌర కార్‌పోర్టులపై ప్రశ్నించిన ఎంపీలు కేశినేని శివనాథ్,



**అంకుశం ప్రతినిధి విజయవాడ డిసెంబర్ 10:** గుజరాత్‌లోని మోధేరా సూర్య దేవాలయం తరహాలో దేశంలోని ప్రముఖ దేవాలయాల్లో సోలార్ కార్‌పోర్ట్‌లను ఏర్పాటు చేసే అంశంపై ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక పథకాన్ని అమలు చేయడం లేదని కేంద్ర నూతన మరియు పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యెస్సో నిక్ లోక్‌సభలో స్పష్టం చేశారు. లోక్ సభలో బుధవారం ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుమళ్ల ప్రసాదరావు, టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు దేవాలయాల్లో సోలార్ కార్‌పోర్ట్‌ల ఏర్పాటు పై కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా, ఆ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్సో నాయక్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, విజయవాడ, అన్నవరం, అహెూబిలం, అరసవల్లి వంటి ప్రధాన దేవాలయాల్లో గుజరాత్‌లో మోధేరాలో అమలైన సోలార్ కార్‌పోర్ట్ నమూనా ప్రతిపాదన, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ఆలయ ట్రస్టులతో చర్చలు వంటి ఎలాంటి ప్రతిపాదన లేదని కేంద్రం మంత్రి స్పష్టం చేశారు.